సాక్షి
కుమురం భీం

మంగళవారం ၊ 1 ၊ అక్టోబర్ ၊ 2024



డీఎస్సీలో సత్తాచాటారు
రాష్ట్ర ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన డీఎస్సీ ఫలితాల్లో ఉమ్మడి జిల్లాలోని యువతి, యువకులు సత్తాచాటారు. కష్టపడి చదివి కొలువుకు చేరువయ్యారు. 8లో▸



పట్టు సాగుతో రైతులకు లబ్ధి
పట్టు పురుగుల సాగుతో రైతులకు లబ్ధి కలుగుతుందని రాష్ట్ర పట్టు పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ లత, సీనియర్ సైంటిస్టు వినోద్‌కుమార్ యాదవ్ తెలిపారు. 10లో▸

గరిష్టం/కనిష్టం
34.2 /26.7

వాతావరణం
ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. ఉష్ణోగ్రతలు స్వల్పంగా పెరుగుతాయి. ఒకటి రెండు చోట్ల వర్షం కురిసే అవకాశం ఉంది.

న్యూస్‌రీల్

నేటి నుంచి సర్టిఫికెట్ల పరిశీలన

ఆసిఫాబాద్‌రూరల్: డీఎస్సీలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు 1:3 నిష్పత్తిలో ధ్రువీకరణ పత్రాల పరిశీలన ఉంటుందని డీఈవో యాదయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 1 నుంచి 5వ తేదీ వరకు జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఒరిజినల్ ధృవ పత్రాలతో పాటు రెండు సెట్ల జిరాక్స్ పత్రాలతో హాజరు కావాలని తెలిపారు. 1:3 నిష్పత్తి లో ఎంపికైన అభ్యర్థులకు మెయిల్, మొబైల్ ద్వారా సమాచారం అందుతుందని ఆయన పేర్కొన్నారు.

జాబ్‌మేళా సద్వినియోగం చేసుకోవాలి

ఆసిఫాబాద్: జిల్లా కేంద్రంలోని టాస్క్ రీజనల్ సెంటర్ కార్యాలయం (పాత కలెక్టరేట్)లో మంగళవారం ఉదయం 9 గంటలకు జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా టాస్క్ రీజనల్ మేనేజర్ సాయికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ పూర్తి చేసి, 30 సంవత్సరాల వయస్సులోపు ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు జాబ్‌మేళాకు హాజరు కావాలని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కంపెనీ స్థాయి పోటీల్లో ప్రతిభ చూపాలి

రెబ్బెన: కంపెనీ స్థాయి పోటీల్లో క్రీడాకారులు ప్రతిభ చూపి పతకాలు సాధించాలని ఇన్‌చార్జి ఎస్‌వోటూజీఎం ఉమాకాంత్ అన్నారు. సోమవారం గోలేటిలోని భీమన్న స్టేడియంలో డబ్ల్యూపీఎస్ వార్షిక క్రీడల్లో భాగంగా బెల్లంపల్లి, మందమర్రి జట్ల మధ్య నియర్‌బై ఏరియా బాస్కెట్ బాల్ పోటీలు నిర్వహించారు. పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఇరు ఏరియాలకు చెందిన క్రీడాకారులు కోల్ ఇండియా స్థాయి పోటీల్లో రాణించేందుకు కృషి చేయాలన్నారు. గతంలో కోల్ ఇండియా పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సీనియర్ క్రీడాకారుల సూచనలు, సలహాలు పాటిస్తూ క్రీడా నైపుణ్యాన్ని సాధించాలన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ అధికారి ప్రశాంత్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ అశోక్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ కిరణ్‌బాబు, జనరల్ కెప్టెన్ చంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి



రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు

ఆసిఫాబాద్‌రూరల్: విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా సైన్స్ అధికారి మధుకర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో రాజేంద్రప్రసాద్ బీఈడీ కళాశాలలో జిల్లాస్థాయి సైన్స్ డ్రామా ఫెస్టివల్స్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సైన్స్‌డ్రామా ఫెస్టివల్‌లో జిల్లా నుంచి వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శనలతో అలరించారన్నారు. మానవజాతి పురోగతి కోసం శాస్త్ర సాంకేతికత అనే అంశంపై విద్యార్థులు నాటికలు ప్రదర్శించినట్లు పేర్కొన్నారు. జన్కాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ద్వితీయ స్థానంలో సిర్పూర్ ఈడెన్ గార్డెన్ స్కూల్ విద్యార్థులు నిలవగా, గెలుపొందిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్!

- రెవెన్యూ, పౌరసరఫరాల శాఖల నిర్లక్ష్య ధోరణి
- అక్రమాలకు పాల్పడ్డ తాత్కాలిక రేషన్ డీలర్లకు అందలం
- విచారణకు జిల్లా సర్వోన్నతాధికారి ఆదేశాలు
- నెల రోజులు దాటినా అక్రమార్కులపై చర్యలు శూన్యం


సాక్షి, ఆసిఫాబాద్: జిల్లాలో కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేస్తూ రెవెన్యూ, పౌరసరఫరాల శాఖల అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. సమస్య పరిష్కరించాలని జిల్లాబాస్ అధికారులను ఆదేశించినా కాలయాపన చేయడమే కాకుండా అక్రమార్కులకు అండదండలు అందిస్తూ తమ చేతుల్లో ఏం లేదంటూ ఒకరిపై ఒకరు నెపం నెట్టేసుకోవడం గమనార్హం. జిల్లా సర్వోన్నతాధికారి ఆదేశాలకే దిక్కూమొక్కూ లేకుంటే సామాన్య ప్రజల పరిస్థితేంటన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

మామూళ్ల మత్తులో..

జిల్లాలో కొందరు రెవెన్యూ, పౌరసరఫరాల శాఖల అధికారులు మామూళ్ల మత్తులో జోగుతుండడంతో పేద ప్రజలకు అందించాల్సిన రేషన్ బియ్యాన్ని రేషన్ డీలర్లు పక్కదారి పట్టిస్తున్నారు. అడపాదడపా రేషన్ డీలర్లపై కేసులు నమోదు చేస్తున్నా అవి కంటితుడుపు చర్యలుగానే మిగిలిపోతున్నాయి. శాశ్వత ప్రాతిపదికన దుకాణాలు దక్కించుకున్న డీలర్లు ఎప్పుడైనా అక్రమాలకు పాల్పడి.. వారిపై 6ఏ కేసు నమోదైతే, జరిమానా కట్టి మళ్లీ షాపులు పొందొచ్చు. కానీ తాత్కాలిక పద్ధతిన రేషన్ షాపులు దక్కించుకున్న డీలర్లపై 6ఏ కేసు నమోదైతే మాత్రం వెంటనే వారి డీలర్‌షిప్ రద్దు చేసి మరొకరికి ఇవ్వాలన్న నిబంధన ఉంది. కానీ ఇటు జిల్లా రెవెన్యూ అధికారులు అటు పౌరసరఫరాల శాఖ అధికారులు నిబంధనను తుంగలో తొక్కుతున్నారు. బెజ్జూరు మండలం చిన్నసిద్దాపూర్ గ్రామానికి చెందిన బినామీ రేషన్ డీలర్ పొర్తెట్టి రవిపై గతంలోనే 6ఏ కేసు నమోదు కాగా.. 8 నెలల కిందట మరోసారి 6ఏ నమోదైంది. తాత్కాలిక పద్ధతిన ఈ షాపు సెల్ఫ్ హెల్ప్ గ్రూపునకు ఇవ్వగా.. అతను బినామీగా వ్యవహరిస్తూ బియ్యాన్ని పక్కదారి పట్టించాడు. తాత్కాలిక పద్ధతిన నిర్వహించే షాపులపై 6ఏ కేసులు నమోదైతే షాపును అర్హులైన ఇతరులకు కేటాయించాల్సి ఉంది. కానీ చిన్నసిద్దాపూర్ రేషన్ షాపు విషయంలో మాత్రం అధికారులు బియ్యం దొంగలకే వత్తాసు పలుకుతున్నారు. పైగా 6ఏ కేసు నమోదైన ఆ డీలర్‌కు క్లీన్‌చిట్ ఇవ్వడం గమనార్హం.

రెండేళ్లలో ఆరే కేసులు..

జిల్లాలో 314 రేషన్ దుకాణాలు ఉన్నాయి. ప్రతినెలా 300 మెట్రిక్ టన్నుల బియ్యం ఈ షాపుల ద్వారా పేదలకు అందుతోంది. కాగా చౌకధర దుకాణల డీలర్లు కొందరు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. పేదలకు అందించాల్సిన రేషన్ బియ్యాన్ని దారి మళ్లించి పక్క రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. డీలర్ల అక్రమాలను అరికట్టాల్సిన అధికారులు మొద్దు నిద్ర నటిస్తున్నారు. జిల్లాలో గత రెండేళ్లలో జైనూరు మండలం రసిమెట్ట గ్రామానికి చెందిన మొహిన్, కాగజ్‌నగర్‌కు చెందిన గణపురం ప్రకాశ్, శేషగిరిరావు, పెంచికల్‌పేట్ మండల కేంద్రంలోని పెద్ది శ్రీనివాస్, వాంకిడి మండల కేంద్రానికి చెందిన వనపర్తి సునీత భాస్కర్, ముజహిద్, బెజ్జూరు మండలం చిన్నసిద్దాపూర్ బినామీ డీలర్‌గా వ్యవహరిస్తున్న పొర్తెట్టి రవిపై 6ఏ కేసులు నమోదయ్యాయి. అయితే సదరు డీలర్లతో కుమ్మక్కైన అధికారులు కేసుల విచారణను సత్వరం పూర్తి చేసి.. జరిమానా విధించి మళ్లీ వారికే చౌకధర దుకాణాలను అప్పగించారు.



GOVERNMENT OF TELANGANA
Consumer Affairs, Food & Civil Supplies Department

O/o Collector (CS),
Kumuram Bheem Asifabad.
Dated 22-08-2024.

Lr.No.DCSOKB/B/202/0003/2020.

INSTRUCTIONS

Sub:- CA, F & CSD - KB Asifabad - temporary/SHG FP Shops - involving in irregularities - reappointing same dealers - Representation of Dr. Palvai Harish Babu, Honorable MLA for Sirpur-001 Assembly Constituency - Forwarding - Certain Instructions issued - Reg.

Ref:-1. Representation of Honorable Dr. Palvai Harish Babu, MLA for Sirpur-001 Assembly Constituency dated 16-08-2024.
2. Instructions of District Collector, KB Asifabad.

000

Attention is drawn to the references cited, wherein the Dr. Palvai Harish Babu, Honorable MLA for Sirpur-001 Assembly Constituency, has represented that some ration dealers in Sirpur (T) and Bejjur mandals are involved in various irregularities. Despite multiple 6-A cases being registered against them, these dealers continue to be awarded

కలెక్టర్ వెంకటేశ్ దోత్రే ఆదేశాలు జారీ చేసిన కాపీ

పట్టించుకోని అధికారులు..

సిర్పూర్(టి) మండలం పారిగాం, బెజ్జూర్ మండలం చిన్నసిద్దాపూర్ గ్రామాలకు చెందిన రేషన్ షాపుల డీలర్లు అక్రమాలకు పాల్పడుతున్నారంటూ.. వారిని తక్షణమే మార్చి అర్హులైన వారికి డీలర్‌షిప్‌లు ఇవ్వాలని కాగజ్‌నగర్ ఎమ్మెల్యే హరీశ్‌బాబు ఆగస్టు 16న జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రేకు లేఖ రాశారు. ఆ లేఖపై కలెక్టర్ స్పందిస్తూ అక్రమాలకు పాల్పడుతున్న డీలర్లపై విచారణ జరిపి, నిజమని తేలితే చర్యలు తీసుకుని, అర్హులైన వారికి తాత్కాలిక పద్ధతిన రేషన్ షాపులు అప్పగించాలని ఆగస్టు 22న అప్పటి కాగజ్‌నగర్ రెవెన్యూ డివిజనల్ అధికారిని ఆదేశించారు. అదే సమయంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణుకు సైతం అక్రమాలపై విచారణ జరపాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్(రెవెన్యూ) ఆదేశాల ప్రకారం సదరు రేషన్‌షాపులను రద్దు చేయాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కాగజ్‌నగర్ ఆర్డీవోకు లేఖ రాశారు. ఒకవైపు జిల్లా కలెక్టరే స్వయంగా ఆదేశాలు జారీ చేసినా.. డీఎస్‌వో ఉత్తర్వులు పంపినా ఆర్డీవో బేఖాతరు చేసినట్లు తెలుస్తోంది. నెల రోజులు దాటినా అక్రమార్కులపై చర్యలు తీసుకోకుండా.. మళ్లీ అక్రమ డీలర్లకే షాపులను అప్పగించేలా చర్యలు తీసుకోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదే అంశంపై అదనపు కలెక్టర్(రెవెన్యూ) దాసరి వేణు 'సాక్షి' వివరణ కోరగా 'కలెక్టర్ ఆదేశాల మేరకు అక్రమ డీలర్లను తొలగించి అర్హులైన వారికి రేషన్ షాపులను అప్పగించాలని పేర్కొంటూ డీఎస్‌వో కాగజ్‌నగర్ ఆర్డీవోకు లేఖ రాశారు. ఎమ్మార్వో సైతం విచారణ నివేదికను అందజేయాల్సి ఉంది. అయితే ఈలోగా మళ్లీ మొదట రేషన్‌షాపులు నిర్వహిస్తున్న వారికే షాపులు కేటాయించడం నిబంధనలకు విరుద్ధం. దీనిపై సమగ్ర నివేదిక కోరుతాను. అనంతరం అర్హులకు రేషన్ షాపులు కేటాయిస్తాం' అని సమాధానం ఇచ్చారు.

నాణ్యమైన విద్యా బోధన అందించాలి



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్ వెంకటేశ్ దోత్రే

- కలెక్టర్ వెంకటేశ్ దోత్రే

సిర్పూర్(టి): ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర గురుకుల పాఠశాలను సోమవారం రాత్రి సందర్శించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని, వర్షాకాలం సీజన్‌లో విద్యార్థులకు వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ శ్రద్ధా శుక్లా, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సత్యనారాయణ, ఏపీఎం దుర్గయ్య, ఎస్సై కమలాకర్ తదితరులు ఉన్నారు.

మేనిఫెస్టోలోని హామీలు నెరవేర్చాలి



వినతిపత్రం అందజేస్తున్న రేషన్ డీలర్లు

ఆసిఫాబాద్: అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరుతూ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రేగుంట కేశవరావు సోమవారం కలెక్టర్ వెంకటేశ్ దోత్రేకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన అంశాల ప్రకారం రేషన్ డీలర్లకు గౌరవ వేతనం రూ.5000 చెల్లించాలని, క్వింటాల్‌కు రూ.300 కమీషన్ చెల్లించాలని, మండల స్థాయి గిడ్డంగిలో ఎలక్ట్రానిక్ ప్రింటెడ్ వే బ్రిడ్జి కాంటా ఏర్పాటు చేయాలన్నారు. రేషన్ డీలర్లకు రూ.10 లక్షల ఇన్సూరెన్స్ అమలు చేసి, హెల్త్ కార్డులు జారీ చేయాలన్నారు. దిగుమతి హమాలీ ప్రభుత్వమే భరించాలని, కేంద్ర ప్రభుత్వం పెంచిన 20 పైసల కమీషన్ ఏరియర్స్ విడుదల చేయాలని, ప్రభుత్వ స్థలాల్లో రేషన్ దుకాణాలకు స్థలం కేటాయించాలని కోరారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేరు శేషగిరి రావు, ఉపాధ్యక్షులు పైడి పురుషోత్తం, జాడి ఆత్మారాం, శంకరయ్య, పైడి ప్రకాశ్, తణుకు మురళి, గజ్జి రవి, తిరుపతి, పెంటయ్య, రేషన్ డీలర్లు ఉన్నారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాలి

ఆసిఫాబాద్: జిల్లాలోని షెడ్యూల్ కులానికి చెందిన విద్యార్థులు 2024 –25 విద్యాసంవత్సరానికి ప్రభుత్వం చెల్లించే ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారి సజీవన్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు ప్రక్రియ మూడు దశల్లో ఉంటుందని, డెమో అథెంటికేషన్, బయోమెట్రిక్ అథెంటికేషన్, రిజిస్ట్రేషన్ దశలు ఉంటాయన్నారు. మొదటి దశలో ఈ పాస్ వెబ్‌సైట్‌లో నూతన/రెన్యూవల్ రిజిస్ట్రేషన్‌లో భాగంగా ఆధార్‌కార్డు నంబర్ సమర్పించి, ఎస్ఎస్‌సీ వివరాలతో సరి చేసుకోవాలన్నారు. రెండో దశలో బయోమెట్రిక్ అథెంటికేషన్ చేయాలని, ఒక వేళ వివరాలు సరిపోకపోతే విద్యార్థి ఉన్న రికార్డు ఆధారంగా మీసేవా కేంద్రాల్లో అప్‌డేట్ చేయాలన్నారు. మూడో దశలో గతంలో మాదిరిగా సంబంధిత ధ్రువపత్రాలు అప్‌లోడ్ చేసి, ఉపకార వేతనాల వివరాలు పూర్తిగా నింపి, దరఖాస్తు సమర్పించాలన్నారు. పూర్తి వివరాలకు జిల్లా కేంద్రంలోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

ఉత్సవాలకు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయాలి

- ఎస్పీ డీవీ శ్రీనివాసరావు

ఆసిఫాబాద్‌అర్బన్: జిల్లాలో రానున్న దుర్గామాత నవరాత్రి, కుమురంభీం వర్ధంతి ఉత్సవాలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాలయంలో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలోని ప్రతీ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆటోలకు ప్రత్యేక గుర్తింపు నంబర్ ఇవ్వాలని పేర్కొన్నారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలన్నారు. పోలీస్‌స్టేషన్‌ల వారీగా సిబ్బందికి ప్రతీవారం పోలీసు కవాతు, లాఠీ వినియోగం, అత్యవసర సమయాల్లో స్పందించే అంశాలపై శిక్షణ ఇవ్వాలని సూచించారు. పెండింగ్ కేసుల స్థితిగతులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో అక్రమ గంజాయి రవాణా, పశువుల రవాణా, పేకాట, గ్యాంబ్లింగ్, మట్కా, గుట్కా, ఇతర నిషేధిత అక్రమ కార్యకలాపాలు జరగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీఎస్పీ రామానుజం, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాలో 30 పోలీస్‌యాక్ట్ కొనసాగింపు

ఆసిఫాబాద్‌అర్బన్: జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా నేటి నుంచి ఈనెల 31వ తేదీ వరకు 30 పోలీస్‌యాక్ట్, 1861 అమలులో ఉంటుందని ఎస్పీ డీవీ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ 30 పోలీస్‌యాక్ట్ అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీసు అధికారి లేదా పోలీసు ఉన్నతాధికారుల నుంచి అనుమతి లేకుండా పబ్లిక్ సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు నిర్వహించరాదన్నారు. కత్తులు, తుపాకులు, చాకులు, కర్రలు, జెండా కర్రలు, దుడ్డుకర్రలు, పేలుడు పదార్థాలు, నేరాలకు ఉసిగొల్పే ఎలాంటి ఆయుధాలను వాడరాదని సూచించారు. లౌడ్ స్పీకర్లు, డీజేలు కూడా నిషేధమని తెలిపారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



మాట్లాడుతున్న ఎస్పీ డీవీ శ్రీనివాసరావు

సమస్యల పరిష్కారానికి చర్యలు

- కలెక్టర్ వెంకటేశ్ దోత్రే
- ప్రజావాణిలో దరఖాస్తుల స్వీకరణ

ఆసిఫాబాద్: సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, ఆర్డీవో లోకేశ్వర్‌రావుతో కలిసి జిల్లా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. జైనూర్ మండలం పాట్నాపూర్‌కు చెందిన బర్గే ముక్తాబాయి తన భర్త మరణించగా వితంతు పింఛన్ మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకుంది. చింతలమానెపల్లి మండలం బాబాపూర్‌కు చెందిన మమ్మిడి జ్యోతి తన సదరం సర్టిఫికెట్ బ్లాక్‌లిస్టులో పెట్టడంతో దివ్యాంగ పింఛన్ రావడం లేదని, తిరిగి పునరుద్ధరించాలని కలెక్టర్‌ను వేడుకుంది. వాంకిడి మండల కేంద్రంలోని లక్ష్మీనగర్‌లో విద్యుత్ తీగలు రోడ్డుపై వేలాడుతున్నాయని, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి సరి చేయాలని కాలనీకి చెందిన దుర్గం శ్యాంరావు కోరాడు. సిర్పూర్(టి) మండలం శివాపురం, పాతట్లగూడ, షేక్ అహ్మద్‌గూడ గ్రామాల నుంచి నిత్యావసర సరుకుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని, గ్రామాల్లో చౌకధరల దుకాణం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు దరఖాస్తు చేసుకున్నారు. తనకు పొరుగు సేవల కింద ఉపాధి కల్పించాలని కోరుతూ దహెగాం మండలం మొట్లగూడకు చెందిన ఎనగందుల సంజీవ్ దరఖాస్తు చేసుకున్నాడు. తన భర్త అనారోగ్యంతో మృతి చెందాడని, వితంతు పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కేంద్రానికి చెందిన సల్మాబేగం కలెక్టర్‌ను వేడుకుంది. తన పట్టా భూమికి సంబంధించిన తప్పులను సవరణ చేయాలని కోరుతూ ఆసిఫాబాద్ మండలం అడదస్నాపూర్‌కు చెందిన మడావి తుకారాం దరఖాస్తు చేసుకున్నాడు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో నిలిచిపోయిన రిజిస్ట్రేషన్లు, మ్యూటేషన్ల ప్రక్రియ ప్రారంభించాలని కోరుతూ జిల్లా కేంద్రంలోని బజార్‌వాడికి చెందిన ఎండీ అహ్మద్ దరఖాస్తు చేసుకున్నాడు. తనకు వంశపారపర్యంగా సంక్రమించిన కౌటాల మండలం ముత్యంపేట శివారులోనని 2.26 ఎకరాల భూమికి కొత్త పట్టాపాస్‌బుక్ జారీ చేయాలని కోరుతూ కర్జై బయ్యాజి దరఖాస్తు చేసుకున్నాడు. కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ వెంకటేశ్ దోత్రే

మందులు అందుబాటులో ఉంచాలని వినతి

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో గల డయాలసిస్ కేంద్రంలో రోగులకు అవసరమున్న మందులు అందుబాటులో ఉంచాలని సీపీఎం నాయకులు కలెక్టర్‌కు విన్నవించారు. మూడు నెలల నుంచి రక్తం పెరుగుదలకు సంబంధించిన ఐరన్ ఇంజక్షన్లు, క్యాల్షియం ట్యాబ్లెట్లు అందుబాటులో లేకపోవడంతో రోగులు ప్రైవేటులో కొనుగోలు చేస్తున్నారన్నారు. మందుల తో పాటు జనరేటర్‌లో డీజిల్ అందుబాటులో ఉంచాలని సీపీఎం నాయకులు దుర్గం దినకర్, గొడిసెల కార్తీక్‌లు వినతిపత్రం సమర్పించారు.



సమస్యను వివరిస్తున్న సీపీఎం నాయకులు


కొత్త పట్టా పాస్‌బుక్ జారీ చేయాలి



మాకు గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో సర్వే నెం. 61/7లో 8.5 ఎకరాల పట్టా భూమి ఉంది. కొత్త పాస్‌బుక్‌ల జారీ సమయంలో మాకు పాస్‌బుక్ ఇవ్వలేదు. దీంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రైతుబంధు నిలిచిపోయింది. కొత్త పట్టా పాస్‌బుక్ జారీ చేయాలి.

– లచ్చుబాయి, అర్లి, వాంకిడి

ప్రత్యేక గ్రామ పంచాయతీ ఏర్పాటు చేయాలి



జైనూర్ మండలం పాట్నాపూర్ పరిధిలో పాట్నాపూర్, గోండుగూడ, ఆన్‌గూడ గ్రామాలున్నాయి. ఈ గ్రామాల్లో 3900 జనాభా ఉంది. గ్రామంలో పాలనాపరమైన కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయి. పంచాయతీలోని అన్‌గూడను విడదీసి ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలి.

– కూసం హన్మంత్‌రావు, పాట్నాపూర్, జైనూర్

జాయింట్ సర్వే చేపట్టాలి



గత 25 ఏళ్ల క్రితం గ్రామంలోని సర్వే నెం.61/7 లో 8.5 ఎకరాల భూమి కొనుగోలు చేశాను. పాత పట్టా పాస్‌బుక్ ఉంది. కొత్త పట్టాపాస్‌బుక్ కోసం దరఖాస్తు చేసుకున్నా ఇవ్వడం లేదు. అటవీ, రెవెన్యూ శాఖ అధికారులు భూమిని నిర్ధారించి, పట్టా పాస్‌బుక్ జారీ చేయాలి.

– వాకోడి జ్ఞానివంత్, ధబోలి, జైనూర్

విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి

- అదనపు కలెక్టర్ దీపక్ తివారి

ఆసిఫాబాద్‌రూరల్: విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పెంపొందించి, నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే 2024లో జిల్లాను ముందుంచాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల హెచ్‌ఎంలకు సమావేశం నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. కేంద్ర విద్య మానవ వనరుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అచీవ్‌మెంట్ సర్వేలో భాగంగా 3, 6, 9వ తరగతుల విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌వో శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడా పాఠశాలలో స్వచ్ఛతా హీ సేవా..

ఆసిఫాబాద్‌రూరల్: మొక్కలను సంరక్షించాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని గిరిజన ఆదర్శ క్రీడాపాఠశాలలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలని, నాటిన మొక్కలను బతికించాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో దత్తారం, డీఎస్‌వో మీనారెడ్డి, హెచ్‌ఎం జంగు తదితరులు పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి

క్లుప్తంగా

పాముకాటుకు ఎద్దు మృతి



ఎద్దు కళేబరం

కెరమెరి: మండలంలోని దేవాపూర్ గ్రామంలో పాముకాటుకు ఎద్దు మృతిచెందింది. సోమవారం ఉదయం పొలం గట్టులో ఎద్దు మేత మేస్తుండగా పాముకాటేయడంతో మృతి చెందిందని బాధిత రైతు జాదవ్ దశరథ్ తెలిపాడు. దీని విలువ రూ.70 వేలు ఉంటుందని అధికారులు ఆదుకోవాలని కోరాడు.

డెంగీ లక్షణాలతో వివాహిత మృతి



భైరి శ్రీలత (ఫైల్)

లోకేశ్వరం: మండలంలోని భాగాపూర్ గ్రామానికి చెందిన వివాహిత భైరి శ్రీలత (24) డెంగీజ్వరంతో [illegible] అక్కడి నుంచి హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్సపొందుతూ సోమవారం మృతిచెందింది. మృతురాలికి భర్త వినీత్, ఇద్దరు కుమారులు ఉన్నారు.

గంజాయి మొక్కలు పెంచుతున్న వ్యక్తి అరెస్టు

తాండూర్: ఇంటి పరిసరాల్లో గంజాయి మొక్కలు పెంచుతున్న ఓ వ్యక్తిని సోమవారం అరెస్టు చేసినట్లు ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. మండలంలోని కిష్టంపేట గ్రామానికి చెందిన కామెర దుర్గయ్య తన ఇంటి ఆవరణలో నిషేధిత గంజాయి మొక్కలు పెంచుతున్నట్లు సమాచారం అందింది. వెంటనే సిబ్బందితో వెళ్లి తనిఖీ చేయగా 8 గంజాయి మొక్కలు కనిపించాయి. ఆ మొక్కలను స్వాధీనం చేసుకుని కామెర దుర్గయ్యను అదుపులో తీసుకున్నామని ఎస్సై తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తిపై కేసు

ఆదిలాబాద్‌టౌన్: ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తిపై టూటౌన్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. టూటౌన్ ఎస్సై విష్ణుప్రకాశ్ కథనం ప్రకారం.. కూరగాయల మార్కెట్లో మునీమ్‌గా పనిచేస్తున్న పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన ఎండీ యాకుబ్ 2021 మే 21న తాటిగూడకు చెందిన మహ్మద్ ఇంతియాజ్‌కు వ్యవసాయ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగం ఇప్పిస్తానని రూ.4.50 లక్షలు డిమాండ్ చేశాడు. అతని వద్ద నుంచి మొదట రూ.2.50 లక్షలు తీసుకున్నాడు. తన బాబాయి ఎండీ సలీమ్ వ్యవసాయ కార్యాలయంలో పనిచేస్తాడని, తన ద్వారా ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికాడు. మాయమాటలు చెప్పి డబ్బులు తీసుకుని కనిపించకుండా పోయాడు. బాధితుడికి ఉద్యోగం ఇప్పించకపోగా డబ్బులు సైతం తిరిగి ఇవ్వలేదు. దీంతో బాధితుడు ఫిర్యాదుతో సోమవారం కేసు దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ ఎస్సై తెలిపారు.

వేమనపల్లిలో చోరీ

వేమనపల్లి: మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద నవునూరి పుల్లయ్యకు చెందిన కిరాణా దుకాణంలో ఆదివారం రాత్రి దొంగలు చోరీకి పాల్పడ్డారు. వివరాలు ఇలా ఉన్నాయి.. దొంగలు ఆ ఇంటి వంటగదిలోకి చొరబడి టీవీ టేబుల్ డెస్క్‌లో 3 తులాల బంగారం, మూడు వరుసల గొలుసును ఎత్తుకెళ్లారు. సమాచారం అందుకున్న సీఐ సుధాకర్, ఎస్సై శ్యాంపటేల్‌లు సోమవారం ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. బాధితుడి ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

పేకాటస్థావరంపై దాడి

లక్సెట్టిపేట: మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తా సమీపంలో ఓ భవనంలో నిర్వహిస్తున్న [illegible]

రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

మంచిర్యాలఅగ్రికల్చర్: ప్రభుత్వం రేషన్‌డీలర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మోటపల్కుల [illegible]

డీఎస్సీలో సత్తాచాటారు

- ఉమ్మడిజిల్లాలో పలువురు అర్హత
- కష్టపడి చదివి ర్యాంకులు పొందిన యువత



రాష్ట్ర ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన డీఎస్సీ ఫలితాల్లో ఉమ్మడి జిల్లాలోని యువతీ, యువకులు సత్తాచాటారు. కష్టపడి చదివి అర్హత సాధించి మంచి ర్యాంకులు సాధించారు. కొందరు తొలిప్రయత్నంలో అర్హత సాధించగా, మరికొందరు టీటీసీ పూర్తిచేసి టీచర్ కొట్టాలని కోచింగ్ తీసుకుని డీఎస్సీ పరీక్ష రాసి ప్రతిభ కనబర్చారు.

మంచిర్యాల జిల్లాలో 18వ ర్యాంకు..



దండేపల్లి: మండల కేంద్రానికి చెందిన యాగండ్ల సాయిప్రసూన. 2019లో టీటీసీ పూర్తి చేసింది. టీచర్ ఉద్యోగం సాధించాలనే తపనతో ఏడాది కోచింగ్ తీసుకుంది. గత ఆగస్టులో డీఎస్సీ పరీక్ష రాసింది. 80.93 మార్కులు సాధించి, జిల్లాలో 18వ ర్యాంకు సాధించింది.

– యాగండ్ల సాయిప్రసూన

ఎలాంటి కోచింగ్ లేకుండానే..



దండేపల్లికి చెందిన గుర్రం మురళీమోహన్ –సుజాత దంపతులు వ్యవసాయం చేస్తుంటారు. వారి కూతురు తేజశ్విని రెండేళ్ల క్రితం టీటీసీ పూర్తిచేసింది. డీఎస్సీ నోటిఫికేషన్ వెలువడింది. ఇంటివద్దనే ఉండి డీఎస్సీకి ప్రిపేర్ అయింది. 76.70 మార్కులు సాధించి, జిల్లా 52వ ర్యాంకు సాధించింది.

– గుర్రం తేజశ్విని, దండేపల్లి

తొలి ప్రయత్నంలోనే..



దండేపల్లి మండలం నర్సాపూర్ చెందిన పూరెళ్ల అనూష. గతంలో కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగ ప్రయత్నాలు చేసింది. ఒకటి, రెండు మార్కుల తేడాతో మిస్ అయ్యాయి. టీటీసీ చేయడంతో, టీచర్ ఉద్యోగ సాధన కోసం కోచింగ్ తీసుకుని, 77.09 మార్కులతో జిల్లా 36వ ర్యాంకు సాధించి, తొలి ప్రయత్నంలోనే డీఎస్సీ అర్హత సాధించింది.

– పూరెళ్ల అనూష

జిల్లా స్థాయిలో 29వ ర్యాంకు..



నర్సాపూర్‌కు చెందిన పూరెళ్ల అఖిల. డీఎస్సీ అర్హత పరీక్షలో 78.87 మార్కులు సాధించి, జిల్లా స్థాయిలో 29వ ర్యాంకు సాధించింది. డీఎస్సీలో అర్హత సాధన కోసం ఆరునెలల కోచింగ్ తీసుకుని, మంచి మార్కులు సాధించింది. తొలి ప్రయత్నంలో అర్హత సాధించడం పట్ల సంతోషంగా ఉంది.

– అఖిల

మొదటి ప్రయత్నంలోనే..



కౌటాల: నాగేపల్లికి చెందిన వాడాయి సుధాకర్ కుమురం భీం జిల్లాలో 35వ ర్యాంకు సాధించారు. కౌటాల ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ చదివి జనగాంలో డైట్ పూర్తి చేశారు. ఇంటి వద్ద ఆన్‌లైన్ క్లాసులు వింటూ డీఎస్సీకి ప్రిపేర్ అయ్యారు. తొలి ప్రయత్నంలోనే 78.3 మార్కులు సాధించిన ఆయన్ను కుటుంబ సభ్యులు, గ్రామస్తులు సుధాకర్‌ను అభినందించారు.

–సుధాకర్

మహిళా కానిస్టేబుల్ డబుల్ ధమాకా



బెల్లంపల్లి: డీఎస్సీ ఫలితాల్లో మహిళా కానిస్టేబుల్ ఒకేసారి రెండు ఉద్యోగాలకు ఎంపికై డబుల్ ధమాకా సాధించింది. బెల్లంపల్లి మండలం బుధాకుర్దుకు చెందిన వీర్ల మౌనిక వన్‌టౌన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తోంది. ఈమె తల్లిదండ్రులు వీర్ల రామయ్య, వజ్రమ్మ దంపతులు. మౌనిక 2020లో కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైంది. భర్త రాజ్‌కుమార్ సింగరేణి కార్మికుడు. ఇద్దరు తోబుట్టువుల్లో రెండో అన్న వినోద్‌కుమార్ ఎక్సైజ్ ఎస్సైగా పని చేస్తుండగా కిరణ్‌కుమార్ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నాడు. మౌనిక డీఎస్సీ నోటిఫికేషన్‌కు దరఖాస్తు చేసింది. రెండు నెలలు పోలీసు ఉద్యోగానికి సెలవు పెట్టి హైదరాబాద్‌లో కోచింగ్ సెంటర్‌లో జాయిన్ అయింది. డీఎస్సీ ఫలితాల్లో ఎస్‌ఏ, ఎస్జీటీ ఉద్యోగాలకు ఎంపికై సత్తా చాటింది. ఇటీవల హాస్టల్ వార్డెన్ ఉద్యోగాన్ని సొంతం చేసుకుంది.

– తల్లిదండ్రులతో మౌనిక

డీఎస్సీలో అర్హత



అప్పాజి గణేశ్



అప్పాజి సతీశ్



అనిల్

పెంచికల్‌పేట్: డీఎస్సీ ఫలితాల్లో యువకులు అర్హత సాధించారు. ఎల్లూర్‌కు చెందిన అన్నదమ్ములు అప్పాజి గణేశ్, అప్పాజీ సతీశ్‌లు ఎస్‌ఏ సోషల్‌లో జిల్లా రెండు, మూడు ర్యాంకులను సాధించారు. అనిల్, సాయిగౌడ్‌లు ఎస్జీటీ విభాగంలో జిల్లా 8, 17 ర్యాంకులు, చేడ్వాయికు చెందిన అశోక్ ఎస్జీటీ జిల్లా 21 ర్యాంకు సాధించారు. చేడ్వాయికి చెందిన రోజా, బొంబాయిగూడకు చెందిన సాయి, ఎల్లూర్‌కి చెందిన రమాకాంత్, మల్లన్న, రవీందర్, ప్రియాంక, లోడుపల్లికి చెందిన కిశోర్ ప్రతిభ చాటారు.



సాయిగౌడ్



అశోక్

నిరుపేద కుటుంబం నుంచి..



కోటపల్లి: మండలంలోని శెట్‌పల్లికి చెందిన వేముల రాజం, లక్ష్మీల కూతురు స్వాతి ఎస్జీటీలో జిల్లాలో 23వ ర్యాంక్ సాధించింది. నిరుపేద కుటుంబానికి చెందిన స్వాతి చిన్ననాటి నుంచే చదువులో ముందు ఉండేది. 2021లో స్వాతికి అనంపల్లి సంపత్‌తో వివాహం కాగా పెళ్లి అయ్యాక కూడా భర్త సహకారంతో చదువును కొనసాగించింది.

– వేముల స్వాతి

భౌతికశాస్త్రంలో జిల్లా టాపర్



ఆంజనేయులు

తాండూర్: మండలంలోని అచ్చులాపూర్‌కు చెందిన ఏకారి ఆంజనేయులు భౌతిక శాస్త్రంలో జిల్లా టాపర్‌గా నిలిచాడు. ఏకారి సత్యనారాయణ–పద్మ దంపతులకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు కాగా కుమారుల్లో ఆంజనేయులు చిన్నవాడు. బజ్జీల బండిపెట్టి వచ్చే కొద్దిపాటి ఆదాయంతో కుటుంబాన్ని పోషిస్తున్నా తల్లిదండ్రులకు చేదోడువాదోడుగా ఉంటూ ఆంజనేయులు కష్టపడి చదివి డీఎస్సీకి ప్రిపేర్ అయ్యాడు. భౌతిక శాస్త్రం విభాగంలో జిల్లాలో ఒకే పోస్టు ఉండగా పరీక్ష రాసి జిల్లా టాపర్‌గా నిలిచాడు. తల్లిదండ్రులు, భార్య సంధ్య ప్రోత్సాహంతోనే సాధించానని ఆంజనేయులు తెలిపాడు.

ర్యాంక్‌లు సాధించిన ఇద్దరు



సంతోష్



సాయికుమార్

ఆసిఫాబాద్‌రూరల్: బూర్గుడలోని బీసీ కాలనీకి చెందిన అనుమల్ల సంతోష్ ఎస్జీటీలో 82.10 మార్కులతో జిల్లాలో 12వ ర్యాంక్ సాధించారు. తల్లి శశికళ, తండ్రి శంకర్ రోజు వారిగా కూలీ పని చేస్తున్నారు. వీరికి ఐదుగురు కుమారులు. ఇందులో సంతోష్ ఎలాంటి కోచింగ్ లేకుండా ఇంటివద్దనే చదివి సత్తాచాటాడు. అదే గ్రామానికి చెందిన సత్తయ్య, తార దంపతుల కుమారుడు సాయికుమార్ ఎస్జీటీలో 75 మార్కులతో జిల్లాస్థాయిలో 60వ ర్యాంక్ సాధించాడు.

ఫైనాన్స్ వేధింపులతో ఒకరి ఆత్మహత్య

భైంసాటౌన్: పట్టణంలోని గోపాల్‌నగర్‌కు చెందిన పాలెప్‌వార్ రాజేశ్ సోమవారం మధ్యాహ్నం ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై ప్రదీప్ కథనం ప్రకారం.. రాజేశ్ (39) స్థానికంగా ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తుండగా, ఏడాది క్రితం ప్రైవేట్ ఫైనాన్స్‌లో టాటా మేజిక్ వాహనం కొనుగోలు చేశాడు. ఈఎంఐలు సక్రమంగా చెల్లించకపోవడంతో రెండురోజుల కిందట ఫైనాన్స్ సిబ్బంది హెచ్చరించి వెళ్లిపోయారు. దీంతో మనస్తాపం చెందిన రాజేశ్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై పేర్కొన్నారు. భార్య జయశ్రీ ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు. మృతుడికి ముగ్గురు కూతుళ్లు ఉన్నారు.

అప్పుల బాధతో వ్యక్తి..

దండేపల్లి: మండలంలోని మామిడిపల్లికి చెందిన కొప్పుల బుచ్చయ్య (50) అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఎస్సై ఉదయ్‌కిరణ్ కథనం ప్రకారం.. బుచ్చయ్య గత నాలుగేళ్ల క్రితం ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశానికి వెళ్తానని సుమారు రూ.10 లక్షల వరకు అప్పులు చేశాడు. ఆయన మోసపోవడంతో గల్ఫ్ దేశానికి వెళ్లలేదు. దీంతో చేసిన అప్పులు తీర్చేందుకు మేదరిపేట సమీపంలోని 4 గుంటల భూమిని అమ్మాడు. అయినా అప్పులు పూర్తిగా తీరలేదు. అవి తీర్చే మార్గం లేక తీవ్ర మనస్తాపం చెందాడు. ఇంట్లో ఆదివారం రాత్రి పురుగుల మందు తాగి వాంతులు చేసుకున్నాడు. కుటుంబీకులు, స్థానికులు గమనించి, మంచిర్యాల ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందాడు. కుమారుడు మహేశ్ ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



బుచ్చన్న మృతదేహం

అనుమానాస్పదంగా మహిళ మృతి



విజయలక్ష్మి (ఫైల్)

మంచిర్యాలక్రైం: జిల్లాకేంద్రంలోని మేదరివాడకు చెందిన చింత విజయలక్ష్మి (47) సోమవారం అనుమానాస్పదంగా మృతిచెందింది. సమాచారం అందుకున్న సీఐ బన్సిలాల్ ఘటనస్థలాన్ని పరిశీలించారు. మృతురాలి మెడపై, చేతులపై కమిలిపోయిన గాయాలు ఉన్నాయి. విజయలక్ష్మి భర్త గతంలో మృతి చెందింది. కుమార్తె భవితకు వివాహమైంది. భర్త చనిపోయిన నాటి నుంచి విజయలక్ష్మి ఒంటరిగా ఉంటోంది. గత కొంత కాలంగా ఆమెకు బంధువుల మధ్య ఆస్తి తగాదాలు ఉన్నాయని కుమార్తె భవిత ఆరోపించింది. కుమార్తె ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు

నస్పూర్: బైక్ అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన సీసీసీ నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై సుగుణాకర్ కథనం ప్రకారం..శ్రీరాంపూర్ బస్టాండ్ ఏరియాకు చెందిన వంగ శ్రీనివాస్(38) బట్టల వ్యాపారి తన మిత్రుడి రాకేశ్‌తో కలిసి ఆదివారం మధ్యాహ్నం బైక్‌పై పని నిమిత్తం మంచిర్యాలకు వెళ్లారు. రాత్రి ఇంటికి తిరిగివస్తుండగా సుమంగళి ఫంక్షన్ హాల్ సమీపంలో జాతీయరహదారి వద్ద బైక్ అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొంది. శ్రీనివాస్ తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. గాయాలైన రాకేశ్‌ను ఆసుపత్రికి తరలించారు. భార్య అమృత ఫిర్యాదుతో సోమవారం కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



శ్రీనివాస్ (ఫైల్)

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

దిలావర్‌పూర్: మండలంలోని సిర్గాపూర్ గ్రామ సమీపంలోని కుంటలో సోమవారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఏఎస్సై భీంరావు పేర్కొన్నారు. మృతుడు నీలం నలుపు చెక్స్‌తో కూడిన షర్ట్ ధరించి నలుపురంగు ప్యాంటు ధరించి ఉన్నాడని తెలిపారు. అతని వయస్సు 30 నుంచి 40 వయస్సు మధ్య ఉంటుందని, స్థానికుల ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

గల్లంతైన మహిళ మృతదేహం లభ్యం

బాసర: బాసర గోదావరి నదిలో గతనెల 27న గల్లంతైన మహిళ మృతదేహం లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాలు..నిజామాబాద్ జిల్లా ధర్మారం గ్రామానికి చెందిన కుటుంబ సభ్యులు బాసర గోదావరి నదిలో స్నానానికి వచ్చారు. జయ (41) గోదావరి నదిలో నీటమునిగింది. గజఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టగా, లోకేశ్వరం మండలం బ్రహ్మేశ్వర్ వద్ద గోదావరి నదిలో సోమవారం జయ మృతదేహాన్ని గుర్తించినట్లు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

హక్కుల పరిరక్షణకు పోరాటం

- ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్

శ్రీరాంపూర్: కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఏఐటీయూసీ పోరాటం చేస్తుందని ఆ యూనియన్ ప్రధాన కార్యదర్శి కే. రాజ్‌కుమార్ తెలిపారు. ఆర్కే 5 గనిలో సోమవారం ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన కార్మికులతో మాట్లాడారు. సింగరేణిలో కార్మికుల పొందుతున్న అనేక హక్కులు, సదుపాయాలు ఏఐటీయూసీ పోరాట ఫలితమే అన్నారు. కార్యక్రమంలో ఆ యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి వీరభద్రయ్య, బ్రాంచ్ కార్యదర్శి షేక్ బాజీ సైదా, ఏరియా కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, ఫిట్ సెక్రెటరీ గునిగంటి నర్సింగరావు, నాయకులు లక్కిరెడ్డి సత్తిరెడ్డి, మల్లేష్, భోగం మదనయ్య, జీపీ రావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాజ్‌కుమార్

ఎన్నికల హామీలు నెరవేరుస్తాం



మాట్లాడుతున్న సీతారామయ్య

మందమర్రిరూరల్: సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల ముందు ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. కేకే–5 గనిపై సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణికి గత ఆర్థికసంవత్సరం వచ్చిన లాభాల వాటా పంపిణీపై కొన్ని సంఘాలు రాద్ధాంతం చేస్తున్నాయన్నారు. టీబీజీకేఎస్ గత పదేళ్ల కాలంలో ఉద్యోగులకు ఏం చేసిందని ప్రశ్నించారు. సమావేశంలో నాయకులు కంది శ్రీనివాస్, రాజేశం, సంపత్ పాల్గొన్నారు.

జోనల్‌స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలు ప్రారంభం



రాష్ట్ర స్థాయికి ఎంపికైన బాలురు

ఆసిఫాబాద్‌రూరల్: రాష్ట్రస్థాయి పోటీలో రాణించాలని డీఎస్‌వో మీనారెడ్డి, ఎస్జీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివరావు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని గిరిజన దర్శ క్రీడ పాఠశాలలో ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం అండర్–17 బాల,బాలికలకు జోనల్ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలను ఏసీఎంవో ఉద్ధవ్ ప్రారంభించారు. ఈ పోటీలకు ఉమ్మడి జిల్లా నుంచి 84 మంది బాల బాలికలు పాల్గొన్నారని, ఇందులో ప్రతిభ కనబర్చిన 16 మంది బాలురు, 16 మంది బాలికలను రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. వీరికి కొన్ని నారాయణపేట జిల్లాలో ఈనెల 3 నుంచి 5 వరకు జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కోచ్ అరవింద్, పీడీలు పీటీలు రాకేశ్, సాయి, దీపిక, విద్యా సాగర్, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర స్థాయికి ఎంపికైన బాలికలు

వాగు దాటి.. సర్వే చేసి



వాగు దాటి సర్వే కోసం వెళ్తున్న అధికారులు

నెన్నెల: మండలంలోని గుండ్లసోమారంలో సర్వే నం.117 నుంచి 135వరకు విరాసత్ కోసం రైతులు దరఖాస్తులు చేసుకున్నారు. ఆ దరఖాస్తులను గుర్తించడానికి మండల ఆర్‌ఐ సులోచన, సర్వేయర్ దశరథం ఎడ్లబండిపై వాగు దాటి వెళ్లారు. సర్వే కోసం రెవెన్యూ అధికారులు ఎడ్లబండిపై వచ్చి సర్వే చేపట్టడం ఆనందంగా ఉందని రైతులు రెవెన్యూ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

గృహిణి మృతిపై విచారణ

నస్పూర్: ఆర్‌ఎంపీ ఇచ్చిన వైద్యం వికటించి గృహిణి మృతి చెందిన ఘటనపై ప్రభుత్వ వైద్య అధికారులు సోమవారం విచారణ చేపట్టారు. నస్పూర్‌లోని నాగార్జునకాలనీలోని చింతం శ్రీలత (24) మృతి పట్ల వచ్చిన ఆరోపణలపై ఉన్నతాధికారుల ఆదేశాలతో విచారణ చేపట్టామని మెడికల్ ఆఫీసర్ సమత తెలిపారు. మృతురాలి ఇంటి చుట్టుపక్కల వారి నుంచి, ఆర్‌ఎంపీ ప్రశాంత్ నుంచి వివరాలు సేకరించామని పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రాన్ని, పరిసరాలను పరిశీలించి సేకరించిన రిపోర్టులను ఉన్నతాధికారులకు పంపించనున్నట్లు తెలిపారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో అనిత, సీహెచ్‌వోలు రమేశ్, రామ్మూర్తి, హెల్త్‌అసిస్టెంట్ వెంకట్, ఏఎన్‌ఎంలు వినోద, సునంద, ఆశవర్కర్ ఉన్నారు.

పోలీస్ బందోబస్తు.

మృతురాలి దహన సంస్కారాల నేపథ్యంలో నాగార్జున కాలనీలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. పీఎంపీ క్లినిక్, అతని ఇంటి వద్ద ముందస్తు బందోబస్తు నిర్వహించారు. ఎలాంటి ఆందోళనలు లేకుండా అంత్యక్రియలు ప్రశాంతంగా ముగిసింది. మంచిర్యాల ఏసీపీ ప్రకాశ్, మంచిర్యాల రూరల్ సీఐ ఆకుల అశోక్, సీసీసీ నస్పూర్, శ్రీరాంపూర్, హాజీపూర్ ఎస్సైలు సుగుణాకర్, సంతోష్, సురేశ్, సిబ్బంది పాల్గొన్నారు.



వివరాలు సేకరిస్తున్న వైద్య అధికారులు

ఆర్‌ఎంపీ రిమాండ్‌కు తరలింపు

చింతం శ్రీలత మృతి చెందిన ఘటనలో ఆర్‌ఎంపీ ప్రశాంత్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు మంచిర్యాల రూరల్ సీఐ ఆకుల అశోక్ తెలిపారు. మృతురాలి తండ్రి సత్తయ్య ఫిర్యాదుతో ప్రశాంత్‌ను అదుపులో తీసుకుని రిమాండ్‌కు తరలించామన్నారు. సీసీసీ నస్పూర్ ఎస్సై నెల్కి సుగుణాకర్, సిబ్బంది, పాల్గొన్నారు.

ఆర్‌ఎంపీ క్లినిక్‌కు నోటీసులు

మంచిర్యాలటౌన్: సాక్షిలో 'ఆర్‌ఎంపీ వైద్యం ...ప్రాణ సంకటం'శీర్షికన వచ్చిన కథనానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సోమవారం స్పందించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి హరీశ్‌రాజ్ మంచిర్యాల డిప్యూటీ డీఎంహెచ్‌వో అనితను విచారణ నిమిత్తం ప్రశాంత్ నిర్వహిస్తున్న నస్పూర్‌లోని క్లినిక్‌ను తనిఖీ చేసి, తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు దాన్ని తెరవద్దంటూ నోటీసులు జారీ చేశారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో మాట్లాడుతూ ఆర్‌ఎంపీలు, పీఎంపీలు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేసి, దగ్గరలో ఉన్న ఆరోగ్య కేంద్రానికి పంపించాలన్నారు. అనుమతి లేకుండా ఇష్టారీతిన ఇంజక్షన్లు వేయడం, చికిత్స అందించడం చేస్తే శాఖాపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు.



క్లినిక్‌ను పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో

అడవులతో పర్యావరణ రక్షణ

లక్సెట్టిపేట: అడవులతోనే పర్యావరణానికి రక్షణ ఉటుందని ఫారెస్టు రేంజి అధికారి అ త్తె సుభాష్ అన్నారు. మండల కేంద్రంలోని గుడ్‌షెప్పర్ పాఠశాల విద్యార్థులకు సోమవారం జెండావెంకటాపూర్ గ్రామ పంచాయతీ పరిధి తలమల గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన వనదర్శిని సమావేశంలో మాట్లాడారు. విద్యార్థులు అడవిలో ఉండే వృక్షాలు, వాటి రక్షణ, అడవుల విలువలు తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఆర్వో హపీజోద్దీన్, బీట్ అధికారులు సత్త య్య, చంద్రశేఖర్, రాజశేఖర్, రాజమణి పా ఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎఫ్‌ఆర్వో సుభాష్

